**320 వ అధ్యాయం**

## ٣٢٠ ـ بَابُ تَحْرِيمِ قَوْلِهِ شَاهِنْشَاه لِلسُّلْطَانِ وَغَيْرِهِ لأَنَّ معناهُ ملِكُ الملُوكِ ولا يوصف بذلك غيرُ اللهِ سُبْحَانَهُ وَتَعَالَى

## రాజులు మొదలగువారిని చక్రవర్తులు అని అనరాదు. చక్రవర్తి అంటే రాజాధిరాజు అని అర్థం. దేవుణ్ణి తప్ప ఇతరుల్ని ఆ పేరుపెట్టి పిలవటం సమంజసం కాదు

١٧٢٦ ـ عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «إِنَّ أَخْنَعَ اسْمٍ عِنْدَ اللهِ عَزَّ وَجَلَّ رَجُلٌ تَسَمَّى مَلِكَ الأَمْلاكِ» متفقٌ عليه. قال سُفْيَانُ بنُ عُيَيْنَةَ «مَلِكُ الأَمْلاكِ» مِثْلُ شَاهِنْشَاه.

1726. హ్జ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: "తన పేరు రాజాధిరాజు అని పెట్టుకున్నవాడి పేరు దేవుని దృష్టిలో అత్యంత నీచమైన పేరు." (బుఖారీ-ముస్లిం)

హ్జ్రత్ సుఫ్యాన్ బిన్ ఉయైనా ఇలా అంటున్నారు: మలికుల్ అమ్లాక్ మరియు షహింషాహ్ అనేవి రెండూ ఒకలాంటి పేర్లే.

*(సహీహ్ బుఖారీలోని అదబ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఆదాబ్ ప్రకరణం)*

### ముఖ్యాంశాలు

దేవుడు వినయవిధేయతల్ని, అణకువ భావాన్ని అత్యంత ఎక్కువగా ప్రేమిస్తాడు. దీనికి భిన్నంగా గర్వాహంకారాలను, పొగరుమోతుతనాన్ని విపరీతంగా అసహ్యించుకుంటాడు. చక్రవర్తి, రాజాధిరాజు అని పిలిపించుకోవటంలో అహంకారం తొంగిచూస్తుంది. అదీగాక ఈ లక్షణం కేవలం అల్లాహ్‌కు మాత్రమే శోభిస్తుంది. కనుక ఇతరుల్ని ఆ పేర్లుపెట్టి పిలవటం ఏమాత్రం శోభించదు.